క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ

భువనగిరి : భువనగిరి రూరల్ ఎస్సైగా సంతోష్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం రూరల్ ఎస్సైగా విధులు నిర్వహించిన దిలీప్ కుమార్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

ఘనంగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి



శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద గురువారం బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జన సంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, జగన్మోహన్‌రెడ్డి, నర్సింహచారి, బలరాం, కృష్ణాచారి, మహమూద్, నగేష్, నరసింహ, బలరాం, భాస్కర్, సంతోష్ ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఆలేరురూరల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు, కంతి విక్రం, కామని ప్రణయ్, ప్రదీప్, శ్రీకాంత్, రాజేష్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మోటకొండూర్: మునుగోడు ఎన్నికల సందర్భంగా ఐటీ మంత్రి కేటీఆర్ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బొడిగె భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 10న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల బాలరాజు, బుడిగ పెంటయ్య, వెంకన్న, మల్లేష్, సత్తయ్య, బాలనర్సయ్య తదితరులు ఉన్నారు.

ఆలేరురూరల్ : కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు అన్నారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నెమిలే మహేందర్ భిక్షం, రమేష్, కిష్టయ్య, వెంకటేష్, సత్యనారాయణ, రాజయ్య, అశోక్ పాల్గొన్నారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో శ్రమదానం

రామన్నపేట : రామన్నపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. అధికారులు సిబ్బంది ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని రాంనగర్ కాలనీకి చెందిన తొర్పునూరి కృష్ణ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ 1993–94 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు రూ. 62వేల ఆర్థికసాయాన్ని గురువారం మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో దండ అరుణ్‌కుమార్, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, గోశిక కరుణాకర్, మల్లేష్, శ్రీశైలం, అశోక్, శ్రీకాంత్‌చారి, మల్లేష్, అక్బర్, వెంకటేశ్వర్లు, జయప్రకాష్, బాద్‌షా, భూపాల్, శ్రీనివాస్‌చారి, శివప్రసాద్, హరినాథ్, బాలకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామ వీఆర్ఏ మహమ్మద్ లాల్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. దహన సంస్కారాల కోసం ప్రభుత్వం తరుపున రూ. 20వేల ఆర్థికసాయాన్ని తహసీల్దార్ ఎం. జయమ్మ అందజేశారు. ఆమె వెంట ఆర్ఐ యాదగిరి, పాండు ఉన్నారు.

పథకాలపై అవగాహన ఉండాలి

మోత్కూరు : అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ, బీమా పథకాలపై ప్రతి కార్మికుడికి అవగాహన ఉండాలని బీఆర్ఎస్‌కేవీ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీను అన్నారు. గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో బాలెంల మధుకుమార్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె.అనిఫ్, మెంట నవీన్, యాదగిరి, కూరెళ్ల నరసింహ, ప్రశాంత్, సతీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

'దళితులను కించపర్చే విధంగా వ్యవహరిస్తున్న కుంభం'

భువనగిరి: డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దళితులను కించపర్చే విధంగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య అన్నారు. గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, రాజేందర్‌రెడ్డి, నాయకులు గోమారి సుధాకర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, అబ్బగాని వెంకట్, రాజు, జంగయ్య పాల్గొన్నారు.

కుల రహిత సమాజానికి జగ్జీవన్‌రామ్ కృషి

భువనగిరిటౌన్ : కుల రహిత సమాజం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో గురువారం డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల వారి అభ్యున్నతి గురించి ఆలోచించిన మహనీయుడు అని కొనియాడారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత జగ్జీవన్‌రామ్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, నాయకులు పాండాల శరత్, సాయి, వడ్డెబోయిన అవినాష్, రావుల అఖిల్, చరణ్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరిటౌన్ : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



రామన్నపేట : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మోత్కూరు : జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

రామన్నపేట : మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ఉపప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దీన్, గురుకు శివ, ఎండీ మహబూబ్, నోముల లింగస్వామి, మేడి శంకర్, కంచి మల్లేష్, రామిని అంజయ్య, వెంకటేష్, గోపాల్, ఇంతియాజ్, రిజ్వాన్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని గురువారం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, రాజు, నర్సింహ, చంద్రయ్య, భూపాల్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి: తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన 30 మంది వివిధ పార్టీల కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేశారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, కార్యదర్శి ప్రకాష్, నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

పట్టణంలోని 29వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, హన్మాపురంలో సీసీరోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, నాయకులు ఉన్నారు.

వలిగొండను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతా

వలిగొండ: వలిగొండ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం వలిగొండ మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీ, మైసమ్మ కాలనీలను ఆయన సందర్శించారు. సీసీరోడ్లు, అండర్ డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట తుమ్మల వెంకట్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి, పలుసం రమేష్, లింగస్వామి, సురకంటి వెంకట్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, శ్రీరాముల నాగరాజు, కొండూరు వెంకటేశం, రత్నయ్య, రవీంద్ర ప్రభాకర్, శాంతి కుమార్ పాల్గొన్నారు.

స్వీపర్ల వేతనాలు పెంచాలి

భువనగిరిటౌన్ : తమ వేతనాలు పెంచాలిని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు పట్టణంలో జెడ్పీ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఇందులో భాగంగా స్కూల్ స్వీపర్స్ ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదె చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ, ఉపాధ్యక్షుడు బైరు జంగయ్య, సహాయకార్యదర్శి వెంకటేష్, తుమూకుంట రమేష్, బాలమని, భిక్షపతి, స్వామి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

భూదాన్‌పోచంపల్లి : మండలంలో రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణానికి ప్రభుత్వం రూ.13.57 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండలంలోని ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, వంకమామిడి గ్రామాల్లో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, దయాకర్‌రావు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దొడ్డి అలివేలు, పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, బొడిగె శంకరయ్య, సర్పంచ్‌లు, సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, ఎంపీటీసీలు యాదగిరి, అమృతధర్మారెడ్డి, పాటి సుధాకర్‌రెడ్డి, బండి కృష్ణ, మాధవరెడ్డి, గరిసె జంగయ్య, యాదగిరి పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే గొంగిడి సునీత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తోటకూరి అనురాధ, పట్టణ అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు, పాపట్ల నరహరి, సుడుగు శ్రీనివాస్ రెడ్డి, కాంటేకార్ పవన్, బాబా తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, మొరిగాడి వెంకటేష్, కౌన్సిలర్ నర్సింహులు, ఆత్మ కమిటీ డైరక్టర్ జల్లి నర్సింహులు, బాలస్వామి, పత్తి వెంకటేష్, సరాబ్ సంతోష్, కూతాటి అంజన్‌కుమార్, పూల శ్రవణ్, సంపత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ మంజూరు చేయడం హర్షణీయం

మోటకొండూర్: జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెడికల్ కాలేజీ మంజూరుకు కృషి చేసిన మంత్రి జగదీశ్ రెడ్డికి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్గిడి బాలయ్య, భూమండ్ల బీరయ్య, బొట్ల పాండు, గంధమల్ల మధు, పల్లపు మధు, పైళ్ల బంగార్‌రెడ్డి, నల్ల జహంగీర్, బాలరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

రాజాపేట: విద్యార్థులు తమ లక్ష్యసాధనకు కృషిచేయాలని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. గురువారం రాజాపేట మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు భారత సేవా శ్రమ సంఘం ప్రతినిధి మునీశ్వరానంద స్వామి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, జెడ్పీటీసీ గోపాల్ గౌడ్, సర్పంచ్ ఈశ్వరమ్మ, పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, ఎంపీఓ కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు మహేందర్‌రెడ్డి, మల్లైమాల, గౌటె లక్ష్మణ్, నీరటి బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

సంక్షిప్త సమాచారం

ఐఎన్‌టీయూసీ కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడిగా శేరిగూడెం గ్రామానికి చెందిన కరెంటోత్ ప్రజ్ఞనాయక్‌ను, మండల అధ్యక్షుడిగా కొత్తగూడెం గ్రామానికి చెందిన రాచకొండ లింగస్వామిలను గురువారం ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి గురువారం నియామక పత్రాలు అందజేశారు.

ఆరాధ్య ఫౌండేషన్ కమిటీల ఎన్నిక

అడ్డగూడూరు : ఆరాధ్య ఫౌండేన్ మండల, యూత్ కమిటీలను గురువారం ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్ రాజ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా తాడోజు మధనాచారి, ఉపాధ్యక్షులుగా అనిల్, సోమేష్, ప్రధాన కార్యదర్శి నరేష్, కోశాధికారి రాజు, కార్యదర్శిగా సైదులు ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షులుగా గణేష్, నవీన్ చారి, గౌరవ అధ్యక్షుడిగా శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి మురళి, కోశాధికారి సుధీర్, కార్యదర్శి సుధాకర్, సహాయ కార్యదర్శిగా మల్లయ్య చారి , నరసింహ చారిలను ఎన్నుకున్నారు.

బీసు సోములుకు నివాళి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో సీపీఐ సీనియర్ నాయకుడు బీసు సోములు వర్ధంతిని గురువారం నిర్వహించారు. బీసు సోములు చిత్రపటానికి సీపీఐ కార్యదర్శి గోదా శ్రీరాములు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన స్థూపం వద్ద ఎర్ర జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, చంద్రయ్య, లక్ష్మీనర్సయ్య, యాదిరెడ్డి, బుషిపాక నరసింహ, ఎల్లంకి మహేష్ పాల్గొన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాల పరిశీలన

మోత్కూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, అంజయ్య, ఎం.రామ్‌రెడ్డి, టి.సుధీర్‌కుమార్, లత, లలితాకుమారి, రవీందర్‌రెడ్డి, మంజుల, కవిత, వెంకటేశ్వర్లు, సైదులు పాల్గొన్నారు.

ప్రపంచ జునోసిస్ డే

గుండాల : మండల కేంద్రంలోని వెటర్నరీ కార్యాలయంలో గురువారం ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యురాలు ప్రత్యూష, పశు వైద్య సిబ్బంది ఉన్నారు.

నియామక పత్రాలు అందజేత

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడిగా వెంకటేష్‌ను నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం వెంకటేష్‌కు డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు.

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా యాస లక్ష్మారెడ్డిని నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి గురువారం నియామకపత్రం అందజేశారు.

అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసిన జంగయ్యయాదవ్

భువనగిరి : కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్లంల జంగయ్య యాదవ్ గురువారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఆయన వెంట పార్టీ మండల మాజీ అధ్యక్షుడు స్వామి, అదినారాయణ, శ్రీరాములు, శ్రీనివాస్, అశోక్, ఐలయ్య, మైలారం వెంకటేష్, నాగయ్య, మహేందర్ పాల్గొన్నారు.

మల్లేష్ యాదవ్‌కు సన్మానం

మోటకొండూర్: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సిరబోయిన మల్లేష్‌యాదవ్ ను గురువారం ఆ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాస్కరుణి రఘునాథరాజు, గడ్డం వెంకటేష్, జంగవెల్లి జహంగీర్, కాంబోజు నాగరాజు, జంపాల సత్తమ్మ, వడ్డెబోయిన పాండు, వెంకట్‌మల్లేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

బోరెడ్డి జ్యోతిరెడ్డికి..

తుర్కపల్లి: కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన బోరెడ్డి జ్యోతిరెడ్డిని గురువారం పలువురు నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కోటా సురేశ్, తలారి అశోక్, గడ్డమీది యాదగిరి, బండారి శ్రీనివాస్, దగడ్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన పాక మల్లేశ్‌యాదవ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ జిల్లా చైర్మన్ పాండు మాట్లాడుతూ తక్కువ వేతనంతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నెలకు రూ.19వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సలహాదారుడు గణపతి, కన్వీనర్ పోట్ట యాదమ్మ, సీఐటీయూసీ నాయకులు కృష్ణ, మండల అధ్యక్షులు ఐలయ్య, ఎల్లేష్, అంజమ్మ, జ్యోతి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు, నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

భూదాన్‌పోచంపల్లి : గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు నర్సింహ, భీమయ్య, గంగయ్య, స్వామి, యాదయ్య, పద్మ, హంసమ్మ, పోచమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం సమ్మె చేశారు. సమ్మెకు సీపీఎం జిల్లా నాయకుడు రచ్చ గోవర్ధన్, మండల కార్యదర్శి వేముల భిక్షం మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సమ్మె పంచాయతీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పెండెం సత్యపాల్, మండల అధ్యక్షుడు కూరెల్ల కిష్టయ్య, సిబ్బంది రాగటి శ్రీనువాస్, జ్ఞానేశ్వర్, పంది స్వామి, సూదగాని రమేష్, బోడ రామనర్సయ్య, పత్తెపురం సుదాకర్, సంగపాక చంద్రమ్మ, తాల్లపెల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : పంచాయతీ కార్మికులకు నెలకు రూ. 19,500ల కనీస వేతనాన్ని చెల్లించాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల సాధనకోసం గ్రామపంచాయతీ కార్మికులు గురువారం నిర్వహించిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. సమ్మెకు సీఐటీయూ మండలకన్వీనర్ గొరిగె సోములు, సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి రాము, శుభకోటి శ్రీనివాస్, ఆచారి, ఎండీ బాబు, కంకల హరీష్, శ్రీను, గాదె ఎల్లయ్య, బొడ్డు రమేష్, గాదె చంద్రయ్య, రేణుక, ఆవనగంటి మహేష్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల అధ్యక్షుడు బుర్ర అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బాలెంల మల్లయ్య, ఉపాధ్యక్షుడు బోనాల శివ, లింగల సోమన్న, నాగులపల్లి బిరప్ప, అవిలయ్య, మల్లేష్, అయోధ్య, మంజుల, శంకరమ్మ, గంగమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ.పాష, నందీశ్వర్, గంగదేవి సైదులు, గుడ్డేటి పాపయ్య, మాంద్ర శ్రీను, నర్సింహ, రాజు, శంకర్, శివాజీ, శ్రీశైలం,దశరథ, నవ్య, మల్లమ్మ, నిర్మల పాల్గొన్నారు.

మోటకొండూర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. సమ్మెకు సీఐటీ యూ మండల కార్యదర్శి ఆంజనేయులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆడెపు స్వామి, గొసంగి పరమేష్, బోగారం వీరస్వామి, బొట్ల గణేష్, గంధమల్ల నరసింహ్మా, బొట్ల అరుణ, అశోక్, భాష, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు పే స్కేలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం సమ్మె నిర్వహించారు. సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు.

వలిగొండ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల జేఏసీ రాష్ట్ర నాయకుడు వడ్డెబోయిన వెంకటేశం అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి సురేందర్, కొండే నర్సింహ, ఎడవెల్లి ఎలమయ్య, చెర్కు అంజయ్య, సూరారం మధు, రాజు, ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, కౌసల్య, మట్టిపెల్లి లింగస్వామి, లలిత, రేణుక , ఇక్కుర్తి పుష్ప, బుంగమట్ల శంకరయ్య, మైసోల్ల లక్ష్మయ్య, భారతమ్మ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. సమ్మెకు నాయకులు చిలువేరు అంజయ్య, దోనూరు నర్సిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల చంద్రకాంత్, యాదయ్య, జంగయ్య, లోడ యాదయ్య, భాస్కర్, ఈశ్వర్, రమేష్, చారి, రఘు, నగేష్, వీరస్వామి, సుశీల, ముత్తమ్మ, విజయ, యశోద,యాదమ్మ, నగేష్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో గురువారం చేపట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాకల శ్రీశైలం, సిద్దెంకి యాదగిరి, గంగోజి లక్ష్మీకాంతం,బాలయ్య, అండమ్మ, బాలమణి, మైసయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు గురువారం సమ్మె నిర్వహించారు. సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు మల్లేశం, యాదమ్మ, ఈశ్వర్, శ్రీనివాస్, వెంకటేష్, బాలయ్య, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

గుండాల : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. సమ్మెకు బీజేపీ మండల అధ్యక్షులు మరాటి బీరప్ప మద్దతు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు గోపాల్, రాములు, యాదగిరి, సురేష్, మహేందర్, పరశురాములు, మల్లయ్య, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 11, 19వ వార్డుల్లోని పలు కాలనీల్లో గురువారం ఆయన పర్యటించారు. ఆ వార్డుల్లో జరుగుతున్న సీసీరోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఉప ఎన్నికలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నానన్నారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లేష్, శ్రీనివాస్‌చారి, గోశిక నర్సింహ్మా, భూపాల్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, జంగయ్య, ఎంఎస్‌గౌడ్, పరమేష్, శేఖర్, పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని వినతి

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని 8వ వార్డు పరిధిలో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీలు నిర్మించాలని కోరుతూ కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీశైలం, రవికుమార్, దేశెట్ల భిక్షం, నర్సింహ, మహేష్, నవీన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమేష్, భిక్షపతి, ఆగయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తా

రామన్నపేట : మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయ పునరిర్మాణ పనులను నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయాన్ని గురువారం దేవాదాయశాఖ అధికారులు, స్థపతులతో కలిసి ఆలయ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి ఎస్‌డీఎఫ్ నుంచి రూ 2.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. నెలరోజుల్లో డిజైన్ రూపకల్పన, ఆమోదం , టెండర్ ప్రక్రియను పూర్తి చేసి నిర్మాణపనులు ప్రారంభించే విధంగా కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఆయనవెంట డీఈ రాజేశ్వర్‌రావు, స్థపతి దామోదరాచారి, ఎఈ కె.రాజయ్య, ఈఓ అంబటి నాగిరెడ్డి, ఆలయచైర్మన్ లవనం ఉపేందర్, అర్చకుడు రవికుమార్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, పోతరాజు సాయి, మల్లేశం, జాడ సంతోష్, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, ఎండీ ఆమేర్, ఉపసర్పంచ్ పాడిచేటి క్రిష్ణ, రాములు, క్రిష్ణమూర్తి, సుగ్రీవులు, విజయానందం, సుదేష్ పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణ డిజైన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

'జ్యోతిరెడ్డికి మండల అధ్యక్ష పదవి ఇవ్వడం సరికాదు'

తుర్కపల్లి: బోరెడ్డి జ్యోతి కుట్ర పూరితంగానే కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవిని చేజిక్కించుకున్నారని ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆరోపించారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కోసం ఏనాడు పనిచేయని జ్యోతిరెడ్డికి మండల అధ్యక్ష పదవి ఇవ్వడంపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఆమె భర్త టీపీసీసీ అధికార ప్రతినిధిగా ఉండగా, భార్యకు మండల అధ్యక్ష పదవి ఇవ్వడం సరికాదన్నారు. దీనిపై గాంధీ భవన్‌కు వెళ్లి నిరసన వ్యక్తం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, మోహన్ బాబునాయక్, ప్రతిభారాజేశ్‌నాయక్, సర్పంచ్ బిచ్చునాయక్, భాస్కర్‌నాయక్, వెంకటేశ్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, వెంకటేశం, వినోద్‌నాయక్, పట్టునాయక్, పవన్‌రాజు, శేఖర్, యాదగిరి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంతో పాటు వావిళ్లపల్లి గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో గురువారం మండల ప్రత్యేకధికారి మాన్యనాయక్, ఏఓ ఉమారాణి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులను పరిశీలించారు. రైతులుకు ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. తనిఖీల్లో ఏఎస్ఓ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో గురువారం మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య, ఏఓ అరుణకుమారి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి పాల్గొన్నారు.